క్లుప్తంగా

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీబాలాజీ రామకృష్ణ దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా సుప్రభాతం, అంకురార్పణం, విశ్వక్సేన, పుణ్యావచనం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఆలయ కమిటీ అధ్యక్షుడు సుర్కంటి మహేందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి పాశం సంజయ్‌బాబు, ప్రతినిధులు సుర్కంటి కనకారెడ్డి, కానుగు శేఖర్, గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరులో పలు ఇళ్లలో చోరీ

అడ్డగూడూరు : గుర్తుతెలియని వ్యక్తులు పలు ఇళ్లలో చోరీకి పాల్పడి నగదు, ఆభరణాలను అపహరించారు. అడ్డగూడూరు మండల కేంద్రంలో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన తుప్పతి భిక్షం, తుప్పతి మల్లయ్య, దాసరి యాదయ్య ఇండ్లలో చోరీ జరిగింది. మరో ఇద్దరి ఇళ్లలో చోరీకి ప్రయత్నం చేశారు. తుప్పతి భిక్షం ఇంట్లో 45 తులాల వెండి, 2 తులాల బంగారం, రూ.6 వేలు, తుప్పతి మల్లయ్య ఇంట్లో రూ.70 వేలు, దాసరి యాదయ్య ఇంట్లో రూ.8 వేలు, 8 తులాల వెండి చోరీకి గురైనట్లుగా ఎస్ఐ నాగరాజు తెలిపారు. క్లూస్ టీమ్‌తో పరిశీలన చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

బీజేపీ గ్రామ కమిటీ ఎన్నిక

సంస్థాన్ నారాయణపురం: బీజేపీ కొత్తగూడెం గ్రామ కమిటీని ఆదివారం ఆ పార్టీ శక్తి కేంద్ర ఇన్‌చార్జి దాసోజు వెంకటాచారి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చనగోని దేవందర్, మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బర్ల పాండు, ప్రధాన కార్యదర్శులుగా నీళ్ల లింగస్వామి, పసుల శివకుమార్, కార్యదర్శులుగా పెంబర్ల గణేష్, చెరుకుపల్లి శ్రీశైలం ఎన్నికయ్యారు.

బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా దేవేందర్


దేవేందర్

భువనగిరి : బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా బుగ్గ దేవేందర్‌ను నియమిస్తూ ఆదివారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

యాదవ విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా కిరణ్

మోత్కూరు : యాదవ విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన అవిశెట్టి కిరణ్‌ను నియమిస్తూ యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చెలకాని వెంకటేష్ యాదవ్ ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా దొండ శ్రీశైలం, ఉపాధ్యక్షుడిగా వడ్డె మహేందర్, పట్టణ అధ్యక్షుడిగా భట్టు నరేష్ ఎన్నికయ్యారు.

నిందితులను శిక్షించాలి

వలిగొండ : బద్దం యాదమ్మ మృతికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని వయోవృద్ధుల సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలోని ఎం తుర్కపల్లిలో ఇటీవల మృతిచెందిన యాదమ్మ వయోవృద్ధురాలు అని చూడకుండా భూమి పట్టా కోసం, మానసికంగా శారీరకంగా హింసించి ఆమె మృతికి కారణమైన కోడలు, కొడుకు, మనవడి పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

భూదాన్‌పోచంపల్లి : మండల సర్వసభ్య సమావేశాన్ని సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాపర్తి భాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలన్నారు.

అవయవదానం

రాజాపేట : మండలంలోని నర్సాపురం గ్రామానికి చెందిన యమ్మ యాదగిరి ఈ నెల 10న రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు.చికిత్స నిమిత్త హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు తెలియజేశారు. దీంతో యాదగిరి కుటుంబ సభ్యులు తమ కుమారుడి మూత్రపిండాలు, లివర్ వంటి ప్రధాన అవయవాలను దానం చేసినట్లు తెలిపారు.

నియామకంపై హర్షం

గుండాల : ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌గా కాల్వ సుజాతను నియమించడం పట్ల ఆర్యవైశ్య సంఘం నాయకుడు దశరథ గుప్తా ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

బస్సు ఢీకొని వృద్ధురాలికి గాయాలు

యాదగిరిగుట్ట: ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ వృద్ధురాలికి గాయాలయ్యాయి. స్థానిక ప్రయాణికులు, బాధితురాలి కుమారుడు రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. రాజాపేట మండలం బొందుగులకు చెందిన బరుగు ఎల్లమ్మ రంగారెడ్డి జిల్లా ఘట్కేసర్ మండలం రాంపల్లిలో నివాసం ఉంటుంది. ఆదివారం సొంత గ్రామమైనా బొందుగులకు వచ్చింది. సాయంత్రం తిరుగు ప్రయాణంలో సొంత గ్రామం నుంచి ఘట్కేసర్ మండలం రాంపల్లికి వెళ్లేందుకు యాదగిరిగుట్ట బస్టాండ్‌కు వచ్చింది. బస్టాండ్‌లోకి వెళ్లే క్రమంలో ఆమెను బస్సు ఢీకొట్టడంతో గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ఆమెను భువనగిరి ఆస్పత్రికి తరలించారు.

శిథిలావస్థలో ఓవర్ హెడ్ ట్యాంక్

- చందుపట్లలో ప్రమాదకరంగా ఉన్న వాటర్ ట్యాంక్
- ఇనుప చువ్వలు తేలి పెచ్చులూడి పడుతున్న వైనం
- ఎప్పుడు కూలుతుందోనని భయాందోళనకు గురవుతున్న స్థానికులు


ఇనుప చువ్వలు తేలిన ట్యాంక్ పైభాగం


ప్రమాదకరంగా ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంక్

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలోని కురుమ సంఘం వెనుక గల ఓవర్ హెడ్ ట్యాంక్ శిథిలావస్థకు చేరింది. పెచ్చులు ఊడి కింద పడుతుండగా ఎప్పుడు కూలుతుందోనని ట్యాంక్ చుట్టు ఉన్న ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఇరువై సంవత్సరాల క్రితం గ్రామంలోని ప్రజలకు నీటి సరఫరా చేసేందుకు 40 వేల లీటర్ల కెపాసిటి గల ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను నిర్మించారు. అప్పట్నుంచి ఇప్పటి వరకు కనీస మరమ్మతులు చేయలేదు. ఇదిలా ఉండగా ఇదే ట్యాంక్‌లో మిషన్ భగీరథ, బోర్ వాటర్ ద్వారా గ్రామానికి నిరంతర వాటర్ సప్‌లై చేస్తున్నారు. కాగా గత మూడేళ్లుగా ట్యాంక్ పెచ్చులు ఊడి కింద పడుతూ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. పలుచోట్ల పగుళ్లు, బీటలు వారి ఇనుప చువ్వలు తేలాయి. ఓవర్‌హెడ్ ట్యాంక్ ఎక్కే నిచ్చెన పూర్తిగా తుప్పుపట్టి వేలాడుతుంది. ట్యాంక్ పెచ్చులు ఊడిపోతూ పడిపోయేందుకు సిద్ధంగా ఉన్నా ఎందుకు తొలగించటం లేదని,ఏదైనా జరగరానిది జరిగి ప్రాణనష్టం జరిగితేనే అధికార యంత్రాంగం స్పందిస్తారా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. స్థానికులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని వెంటనే వాటర్ ట్యాంక్‌ను తొలగించి దాని స్థానంలో మరో ట్యాంక్‌ను నిర్మించాలని కోరుతున్నారు.

నూతన ట్యాంక్‌ను నిర్మించాలి



ఓవర్ హెడ్ ట్యాంక్ నుంచి పెచ్చులు ఊడి పడుతున్నాయి. ఎప్పుడు కూలుతుందోనని భయపడాల్సి వస్తుంది. అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికైనా శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్‌ను తొలగించి నూతన ట్యాంక్ నిర్మించాలని కోరుతున్నాం.

– షేక్ సర్వర్‌బీ, చందుపట్ల

పట్టించుకోవడం లేదు



గ్రామంలోని ఓవర్‌హెడ్ ట్యాంక్ ప్రమాదకరంగా ఉందని నూతన ట్యాంక్‌ను నిర్మించాలని సంబంధిత అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదు. సంబంధిత అధికారులు వెంటనే వాటర్ ట్యాంక్‌ను తొలగించి దాని స్థానంలో మరో ట్యాంక్‌ను నిర్మించాలి.

–చిన్నం పాండు, మాజీ సర్పంచ్

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశాం


ఆత్మకూరు(ఎం) : పరీక్ష కేంద్రంలో హాల్ టికెట్ నంబర్లు వేస్తున్న సిబ్బంది

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో సోమవారం నుంచి జరుగనున్న పదో తరగతి వార్షిక పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో 3 సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. బాలుర ఉన్నత పాఠశాలలో 210మంది, బాలికల ఉన్నత పాఠశాలలో 154 మంది, కృష్ణవేణి హైస్కూల్‌లో 178 మంది మొత్తం 542 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.

ఆత్మకూరు(ఎం): పదో తరగతి వార్షిక పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బెంచీలపై హాల్ టికెట్ నంబర్‌లను వేశారు. మండలంలో 187 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నారు. ఇందులో 94 మంది బాలురు, 93 మంది బాలికలు ఉన్నారు. పరీక్షల నిర్వహణకు 12 మంది ఇన్విజిలేటర్లను, ఒక చీఫ్ సూపరింటెండెంట్ అధికారిని, ఒక డిపార్ట్‌మెంటల్ అధికారిని నియమించారు.

మోత్కూరు : పదవ తరగతి వార్షిక పరీక్షల కోసం మండల కేంద్రంలో మూడు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి వీపూరి శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 193 మంది, సేక్రెడ్ హార్ట్ హైస్కూల్‌లో 260 మంది, దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంలో 53 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు.

బీబీనగర్: పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాటు చేశామని ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల, కిడ్స్ కింగ్‌డమ్ హైస్కూల్, మాంటిస్సోరి హైస్కూల్, లిటిల్ బర్డ్స్ హైస్కూల్‌లలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 764మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

తుర్కపల్లి: మండలంలోని తిర్మాలపూర్ గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వంగ నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ వెంకటేశ్, కొండల్, శంకరయ్య, చాడ కరుణాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, లక్ష్మన్, కరుణాకర్‌రెడ్డి, నిశాంత్, కిష్టయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


నూతన బూత్ కమిటీ అధ్యక్షులను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

చౌటుప్పల్ : కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, జిల్లా టెలికాం బోర్డు మెంబర్ రమనగోని శంకర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు బూత్‌లకు ఆదివారం నూతన అధ్యక్షులను నియమించారు. 29వ బూత్‌కు సిరిపంగి యాదగిరి, 46వ బూత్‌కు నల్ల బాలయ్య, 40వ బూత్‌కు ఊడుగు నవీన్,44వ బూత్‌కు ఓరుగంటి భానుప్రకాష్‌లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే ఒరిగేదేమీలేదన్న విషయాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, మండల అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేశం, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, దాసోజు భిక్షమాచారి, బత్తుల జంగయ్య, కాసుల వెంకటేశం, నల్ల అంజయ్య, బాతరాజు తరుణ్, పెద్దగోని జంగయ్య, ఎల్లంకి పాండు, నల్ల శివప్రసాద్, ఊడుగు శ్రీశైలం , సందగళ్ల కిరణ్, అచ్చయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు


విగ్రహ ప్రతిష్ఠాపన పూజలో పాల్గొన్న వేద పండితులు


పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహిస్తున్న అర్చకులు

రాజాపేట : మండలంలోని రేణికుంట పరిధిలో నూతనంగా నిర్మించిన సంకల్పసిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాయ ప్రతిష్ఠాపన ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం వేద పండితులు శ్రీమాన్ డాక్టర్ ఎం ముత్తుబట్టర్, దీవి శ్రీనివాస దీక్షితులు, బిక్కవోలు కేశవాచార్యులు, వీవీఆర్‌బీజీఆర్‌కే గౌతమ్ (కృష్ణ)ల బృందం సభ్యుల వేద మంత్రోచ్ఛరణలతో ఉదయం విశ్వక్సేనారాధన, పుణ్యావచనం, పంచశయ్యోద్ధరణం, త్రిషవణ స్నపనలు, రత్నవ్యాసం, యంత్ర దవమూర్తి స్థాపనలు, మహాపూర్ణాహుతి, జీవ కళావాహనం, దివ్యమంగళ విగ్రహదర్శనం కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తిరుమల తిరుపతి శ్రీవారి ప్రధానార్చకులు శ్రీమాన్ అర్చకం వేణుగోపాల దీక్షితులు సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి విగ్రహ, అనుబంధ విగ్రహాల యంత్ర ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా నిర్వాహకులు, పోలీస్, ఆరోగ్య సిబ్బంది చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో కూర భద్రినాథ్, కుంబాల ఎల్లారెడ్డి, సూదిరెడ్డి నాగిరెడ్డి, వట్టం రాఘవేంద్ర, సమ్మెట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

భువనగిరిటౌన్ : పదో తరగతది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలి

మోత్కూరు : రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ నియామకాల్లో బీసీలకు అధిక ప్రాధాన్యం కల్పించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికలలో బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించాలన్నారు. బీసీ కుల గణనపై ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం జీఓ విడుదల చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

సంతను సద్వినియోగం చేసుకోవాలి


వ్యాపారులతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్

మోత్కూరు : సంతను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఆదివారం సంత ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతలో పశువుల కోసం నీటి తొట్టిని ఏర్పాటు చేసినట్లు, క్రయ విక్రయదారుల కోసం మంచి నీటి (ఫిల్టర్ వాటర్) సదుపాయం కల్పించినట్లు తెలిపారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002–03 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సూదగాని స్వామి, జోగు అనిల్, మాద రమేష్, కొంగరి పరుశరాములు, పోతగాని శ్రీను, కట్టెకోల శైలజ, హేమలత, మాధవి, సంతోష పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అత్త మృతిని జీర్ణించుకోలేక కోడలు మృతి

- ఒకే రోజు ఇద్దరు హఠాన్మరణం
- యాదాద్రి జిల్లాలో విషాదం


భారతమ్మ (ఫైల్)


మంగమ్మ (ఫైల్)

యాదగిరిగుట్ట రూరల్: అత్త మృతిని జీర్ణించుకోలేక కోడలు కూడా గుండెపోటుతో కుప్పకూలి తనువు చాలించింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో చోటు చేసుకున్న ఈ విషాదకర ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. యాదగిరిగుట్ట మండలం దాతారుపల్లి ఆవాసమైన గొల్లగుడిసె గ్రామానికి చెందిన చుక్కల భారతమ్మ (65) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న తల్లిని చూసేందుకు శనివారం భువనగిరి మండలం రాయగిరిలోని పుట్టింటికి వెళ్లింది. ఆదివారం ఉదయం అకస్మాత్తుగా ఆమె గుండెపోటుతో మరణించింది. ఆమె మృతదేహాన్ని కుటుంబ సభ్యులు స్వగ్రామమైన గొల్లగుడిసెకు తీసుకువచ్చారు. అత్త మృతదేహాన్ని చూసిన కోడలు చుక్కల మంగమ్మ (26) కన్నీరు మున్నీరైంది. పెద్ద పెట్టున రోదిస్తూనే మంగమ్మ కుప్పకూలి అపస్మారకస్థితిలోకి వెళ్లింది. వెంటనే ఆమెను భువనగిరి ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే గుండెపోటుతో మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మంగమ్మ కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతోందని బంధువులు తెలిపారు. అత్తా కోడళ్లు ఒకే రోజు మృతిచెందడంతో గొల్లగుడిసె గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మంగమ్మకు ఇద్దరు పిల్లలు ఉండగా, భర్త మేస్త్రీగా జీవనం సాగిస్తున్నాడు.

విద్యార్థులు పరీక్షలంటే భయం వీడాలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : విద్యార్థులు పరీక్షలపై భయం వీడాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గంగదేవి సాయినాథ్ అన్నారు. పట్టణకేంద్రంలో ఇటీవల ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్టులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన గౌతమి గ్రామర్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఆకుల విశాల్‌తేజ, ఆర్. మనోహర్‌లకు ఆదివారం స్కూల్ కరస్పాండెంట్ రావుల జంగయ్య చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలంటే భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా, స్వేచ్ఛగా పరీక్షలు రాసి మంచి ఫలితాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు పరమేష్, పాఠశాల ఉపాధ్యాయులు బెనర్జీ, పాండురంగం, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం


ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

రాజాపేట : పెరుక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం పురగిరి క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మేడిశెట్టి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు సోమసాని రాజమల్లయ్య, నాయకులు అంకతి బాలయ్య, మేడిశెట్టి సురేందర్, అంకతి రమేష్, సందిల వెంకటేశం, నరిశెట్టి కనకయ్య, దాచపల్లి శ్రీను, అంకతి వెంకటేశం, శ్రీను, చింతం వేణు, బేల నవీన్, గజ్జెల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని గొలనుకొండ గ్రామంలో ప్లాట్లు పొందిన లబ్ధిదారులు ఆదివారం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, రవి, రమేష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో ఆలయ వార్షికోత్సవం


పూజలు చేస్తున్న భక్తులు

మోత్కూరు : మోత్కూరు పురపాలక పరిధిలోని కొండాపురంలోని భక్తాంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. అర్చకులు పారునంది లక్ష్మణమూర్తి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం రిటైర్డ్ ఎంఈఓ మన్నె అంజయ్య సహకారంతో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షుడు గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, కౌన్సిలర్ దబ్బెటి విజయరమేష్, ఆలయ కమిటీ ప్రతినిధులు మీలా వెంకటేషం, బాలగని శ్రీను, బీసు రవి, మన్నె వెంకటేషం తదితరులు పాల్గొన్నారు.

నాగరిగారి ప్రీతమ్‌ను కలిసిన నాయకులు


భువనగిరిరూరల్ : ప్రీతమ్‌ను సన్మానిస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

భువనగిరి రూరల్ : ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన నాగరిగారి ప్రీతంను ఆదివారం ఎన్ఎస్‌యూఐ ఉపాధ్యక్షులు నోముల తరుణ్‌తో పాటు పలువురు ఎన్ఎస్‌యూఐ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా అర్హులైన ఎస్సీలకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిధులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కానుకుంట్ల బాబురావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కానుకుంట్ల కొండల్, కార్యదర్శి బాలస్వామి, పొట్ట శరత్, రాజు పాల్గొన్నారు.

మోత్కూరు : ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియామకమైన మోత్కూరుకు చెందిన నాగరిగారి ప్రీతమ్‌ను ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహ్మారెడ్డి, ఎన్ఎస్‌యూఐ యూత్ కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండీ అయాజ్, జిల్లా నాయకుడు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకులు దాసరి ప్రవీణ్, బండారు ప్రశాంత్‌రెడ్డి, ఎం.డి.జావేద్, బాబర్, గంధమల్ల ప్రవీణ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

మోత్కూరు : మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు ఆదివారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సోమనర్సయ్య, వేణుగోపాల్‌రెడ్డి, గణేష్, జితేందర్‌రెడ్డి, బి.రవీందర్‌రెడ్డి ఉన్నారు.


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

శివాలయం నిర్మాణానికి విరాళం

గుండాల : మండలంలోని వెల్మజాల గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన మహా శివుడి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన పోకల శ్రీకాంత్, లావణ్య, ఆరుష్, విజయలక్ష్మిలు పోకల రాములు జ్ఞాపకార్థం ఒక లక్ష వెయ్యి నూట పదహారు రూపాయలు, అండాలమ్మ, రంగరావుల జ్ఞాపకార్థం ఒక లక్షా పదివేల నూట పదహారు రూపాయలను ఆదివారం విరాళం అందజేశారు. అదే విధంగా గ్రామానికి చెందిన నాగబంధి లక్ష్మయ్య, వజ్రమ్మలు రూ.21 వేలు, 2002–03 బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.50 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు దాస ప్రసాద్, వేణుగోపాల్, బాలకృష్ణ, నర్సింహ్మారెడ్డి, భాస్కర్, శ్రీనివాస్, బాలమల్లు, సుభాషిణిశేషగిరి రావు, రామచంద్రయ్య, బాలరాజు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ శిబిరం

బీబీనగర్ : మండలంలోని రాఘవాపురం, లక్ష్మలక్ష్మీ దేవిగూడెం గ్రామాల్లో ఆదివారం తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా ఆర్మీ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరం నిర్వహించి పలువురు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పాండురంగశర్మ, ఎన్ఎస్ఎస్ క్యాంప్ కో ఆర్డినేటర్స్ విజయలక్ష్మి, స్రవంతి, ప్రతిభ, సంతోష, వైద్యులు సరోజ తదితరులు పాల్గొన్నారు.

పాన్‌షాప్‌లో చోరీ

రామన్నపేట : గుర్తు తెలియని వ్యక్తులు పాన్ షాప్‌లో చోరీకి పాల్పడ్డారు. ఈ సంఘటన శనివారం రాత్రి రామన్నపేట మండల కేంద్రంలో జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన సోదరులు తాటిపాముల సాయి, శ్రవణ్‌కుమార్ చిట్యాల రోడ్డులో పాన్‌షాప్‌ను నిర్వహిస్తున్నారు. శనివారం రాత్రి 11 గంటలకు సాయి షాపును మూసి ఇంటికి వెళ్లాడు. ఉదయం షాపు తెరిచేందుకు వెళ్లగా తాళాలు పగులగొట్టి ఉన్నాయి. తెరచి చూడగా సిగరెట్ డబ్బాలు, పాన్ తయారీకి ఉపయోగించే సామగ్రి కనిపించలేదు. వాటి విలువ సుమారు రూ.పదివేల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు. ఈ మేరకు బాధితుడు సాయి ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

బాలెంల రమేష్‌కు భారతీయ ప్రతిభ రత్న అవార్డు

అడ్డగూడూరు : మండలంలో ఫ్రీ అంబులెన్సు సేవలను నిర్వహిస్తున్న సుగతి ఫౌండేషన్ చైర్మన్ బాలెంల రమేష్‌కు గోల్డెన్ ఫ్యూచర్ గ్లోబల్ సేవ్ ఫౌండేషన్ అందించే భారతీయ ప్రతిభ రత్న అవార్డు లభించింది. ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతి గోల్డెన్ ఫ్యూచర్ గ్లోబల్ సేవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఈ అవార్డును అందుకున్నారు.

ఆర్థికసాయం అందజేత

తుర్కపల్లి: మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో చిందు యక్షగాన కళాకారులకు గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు బాలుయాదవ్ ఆదివారం రూ.5 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కోట భిక్షపతి, శ్రీశైలం, సిల్వేరు దుర్గయ్య, బాలనర్సింహ, కిష్టయ్య, కోట రాజు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి బియ్యం..

భువనగిరి రూరల్ : మండలంలోని రాయగిరి సహృదయ అనాథ వృద్ధాశ్రమానికి వెలువర్తి సాయికిరణ్ జ్ఞాపకార్థం ఆదివారం 50 కిలోల బియ్యం, పండ్లను డీఎస్పీ జిల్లా కమిటీ సభ్యుడు వెలువర్తి శ్రీకాంత్ మహారాజ్ అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మమ్మ, మధు, రాంబాబు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

108కలశాలతో అభిషేకం


స్వామివారికి క్షీరాభిషేకం చేస్తున్న అర్చకులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల గ్రామంలోని శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం 108 కలశాలతో స్వామివారికి క్షీరాభిషేకం చేశారు. వేడుకల్లో జెడ్పీటీసీ దంపతులు కోట పుష్పలతామల్లారెడ్డి పూజలు నిర్వహించారు. అనంతరం సుదర్శన హవనం, హోమం, తిరువీధి ఉత్సవం(గరుడ సేవ) తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పాక నర్సింహ, గట్టు పాండురంగారెడ్డి, రంగ మధు, భోగ చంద్రశేఖర్, రాజారమేష్, గంగాపురం వెంకటేశం, నూకల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.